
సాక్షి
బాపట్ల
మంగళవారం । 9 । ఏప్రిల్ । 2024



అన్నా...జగన్‌తో కరచాలనం చేస్తున్న మహిళలు



వినుకొండలో బస్సు యాత్రకు హాజరైన జనసందోహంలో ఓ భాగం. ఇన్‌సెట్‌లో ఓ అవ్వ బాధను ఆలకిస్తున్న వైఎస్ జగన్



అభిమాన ప్రభంజనం



బస్సు నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్. పక్కన ఎమ్మెల్యే బొల్లా



మరో ప్రభంజనానికి నాందిలా
మహోజ్వలిత చరితకు స్ఫూర్తిలా..
మహా సంగ్రామంలో సైనికుల్లా...
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగమనంతో
పల్నాట పల్లెలు, పట్టణాలు పరవశిస్తున్నాయి..
పాదం పాదం కలుపుతూ కదం తొక్కుతున్నాయి..
చేయి చేయి కలిపి సంఘటితమవుతున్నాయి
'మేమంతా సిద్ధం' యాత్రలో ఉరకలెత్తుతున్నాయి..
రేపటి వెలుగులకు దిక్సూచిగా మారుతున్నాయి..
రాజన్న బిడ్డ వెంటే మేమంటూ ...
రావాలి మళ్లీ మీరే మా ముఖ్యమంత్రిగా అంటూ
జయ జయ జయహో అంటూ జేజేలు పలుకుతున్నాయి...
జగన్నినాదానికి గొంతుకలవుతున్నాయి..

- పల్నాడు గడ్డపై అడుగిడిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర
- అడుగడుగునా జననీరాజనం
- సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్రకు భారీగా తరలివచ్చిన ప్రజలు
- దారిపొడవునా పూలవర్షం కురిపించిన అభిమాన జనసందోహం
- మార్మోగిన జగన్నినాదం

సాక్షి ప్రతినిధి,గుంటూరు/సాక్షి,నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర పల్నాడులో ప్రవేశించింది. సంక్షేమ సారధికి ప్రజలు నీరాజనాలు పలికారు. అభిమానం ఉప్పొంగింది. మండు వేసవిలోనూ దారి పొడవున సంతోషాల జల్లు కురిసింది. భగభగ మండే భానుడు సైతం ప్రజాభిమానం ముందు మూగబోయాడు. ఎండను కూడా లెక్క చేయకుండా తమ అభిమాన నేత కోసం మహిళలు, అవ్వలు, తాతలు రోడ్లపై వేచి చూశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర వినుకొండ నియోజకవర్గంలో ఆద్యంతం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. చిన్నారుల కేరింతలు..విద్యార్థుల సంబరాలు... యువత ఆనందోత్సాహాలు..మహిళల అభిమానం నడుమ బస్సు యాత్ర ముందుకు కదిలింది.

చింతలచెరువులో ఘనస్వాగతం

తొలుత వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం చింతలచెరువు గ్రామంలోకి ప్రవేశించింది. తమ అభిమాన నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, చిలకలూరిపేట అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు, పార్టీ నాయకులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు ఉత్సాహంతో కదం తొక్కారు.

ఆప్యాయంగా పలకరిస్తూ...

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సులో నుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఐనవోలు గ్రామంలో దివ్యాంగులైన చంద్ర ప్రసన్న, చంద్ర చంద్రశేఖర్‌లు మండుటెండను లెక్కచేయకుండా సీఎం రాక కోసం వేచి ఉన్నారు. ఇది గమనించిన సీఎం వారిని పలుకరించారు. దీంతో వారి సంతోషానికి అవధుల్లేవు. సీఎం జగన్ మాట్లాడుతూ మరలా మనందరి ప్రభుత్వం వస్తుందని మనందరి ప్రభుత్వంలో మీకు తగిన మేలు జరుగుతుందని హామీ ఇచ్చారు.



నిలువెత్తు అభిమానం...వైఎస్ జగన్‌కు గజమాలతో స్వాగతం

సమస్యలు వింటూ.. పరిష్కారం చూపుతూ

బాధితుల సమస్యలు సీఎం వైఎస్ జగన్ ఓపికగా విన్నారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి వెంటనే పరిష్కారం అయ్యేలా చూశారు. నూజెండ్ల మండలం కంభంపాడు గ్రామానికి చెందిన దంపతులు కీర్తిపాటి వేణుకుమార్, అనురాధలు తమ కుమార్తె ప్రైజీ(9) కంటి సమస్యను జగనన్న దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించగా వారి అర్జీని తెప్పించుకొని, త్వరలోనే సమ్యను పరిష్కరిస్తామని తెలిపారు. అర్జీ అందుకున్న గంటల వ్యవధిలోనే సీఎంఓ కార్యాలయం నుంచి తండ్రికి ఫోన్ కాల్ రావడంతో, తమ చిన్నారి సమస్య పరిష్కారానికి మార్గం సులభతరం కావస్తుండటంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తమ హృదయాలలో పెట్టుకొంటామంటూ సంతోషం వ్యక్తం చేశారు.

- శావల్యాపురం మండలం కారుమంచి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మల్లాపరపు పున్నారావు-రుఘున్నీలు తమ కూతురు రోహిణి ఐదు సంవత్సరాల నుంచి వెన్నపూస వ్యాధితో బాధపడుతుందని పలు వైద్యశాలలో వైద్య చికిత్స చేయించినా నేటి వరకు పురోగతి లేదని దానికితోడు ఆరోగ్యశ్రీ కార్డు వర్తించలేదని రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి వివరించారు.
- మండలంలోని భాస్కర్‌నగర్ గ్రామానికి చెందిన సజ్జా సౌజన్య తన భర్త పాముకాటుతో మృతి చెంది సంవత్సరాల గడుస్తున్నా నేటి వరకు ప్రభుత్వ పరంగా బీమా రూ.5 లక్షల మంజూరు కాలేదని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి తెలిపారు. స్పందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కారిస్తామని హామీ ఇవ్వటంతో బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.
- బస్సు యాత్ర సీతారామపురం జంక్షన్ వద్దకు చేరుకోగానే మోదుగుల వెంకటేశ్వరమ్మ అనే మహిళ డాక్టర్ నడవలేని స్థితిలో ముఖ్యమంత్రి కాన్వాయ్ దగ్గరకు చేరుకుంది. ఆమెను చూసిన జగన్ వెంటనే బస్సు ఆపి ఆమె వద్దకు వచ్చి సమస్య తెలుసుకున్నారు. తనకు సీతారామపురం గ్రామంలో 2.46 ఎకరాల భూమి ఉందని, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అనుచరులు ఆక్రమించుకొని 80 సెంట్లు మాత్రమే రెవెన్యూ రికార్డులో భూమి ఉన్నట్లు చూపించారని ముఖ్యమంత్రికి వివరించింది. సమస్యను పరిష్కరించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

జనకొండ... వినుకొండ

వినుకొండ వీధులన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. జననేత బస్సు యాత్రకు సంఘీభావం తెలిపేందుకు వేలాది మంది ప్రజలు దారిపొడువునా నిలబడి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు భారీ గజమాలలను క్రేన్ల సహాయంతో దారి పొడువునా ఉంచి వైఎస్ జగన్‌ను పట్టణంలోకి ఆహ్వానించారు. చీకటీగలపాలెం వద్ద పెద్దఎత్తున ముస్లిం మహిళలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి బస్సు వినుకొండ చెక్‌పోస్టు సెంటర్ వైపుగా వెళ్లింది. తన కోసం మండుటెండలో వేచి చూస్తున్న అభిమానులకు బస్సు టాప్ నుంచి అభివాదం చేస్తూ వైఎస్ జగన్ ముందుకు సాగారు. బస్సుపైన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ ఆయన వెంట ఉండి ప్రజలకు అభివాదం చేశారు. అటు నుంచి శివయ్య స్థూపం సెంటర్‌మీదుగా రైల్వేస్టేషన్ రోడ్డు, నిర్మలా స్కూల్ మీదుగా వినుకొండ పట్టణంలో బస్సు యాత్ర సాగింది.



నమస్తే మామ...చిన్నారి ఆనందం



అభిమాన నేతను చూసేందుకు వచ్చిన మహిళలు

అభిమాన నేతను చూసిన ఆనందం



చిన్నా...జగన్ మామయ్య కనిపించారా

వినుకొండ నుంచి వితంరాజుపల్లి, కనమర్లపూడి గ్రామాల మీదుగా బస్సు యాత్ర సాగింది. అడుగడుగున మహిళలు, యువత రోడ్డుపై నిల్చుని కాన్వాయ్‌ని ఆపి తమ అభిమాన నేతను తనివితీరా చూశారు. దారిమధ్యలో నిల్చుని తమ సమస్యలు తెలిపిన వారికి అక్కడిక్కడే వైఎస్ జగన్ పరిష్కార మార్గం చూపారు. అక్కడి నుంచి శావల్యాపురం, పోట్లూరుల మీదుగా యాత్ర సాగింది. రాత్రి 8 గంటలైన రోడ్డుపై బస్సు యాత్ర కోసం వేచి చూసి జననేతకు ఘన స్వాగతం పలికారు. తర్వాత గంటావారిపాలెం గ్రామంలో అభిమానులకు సీఎం అభివాదం చేసుకుంటూ యాత్ర సాగి, రాత్రి 8.30 గంటలకు గంటావారిపాలెం శివారులో ఏర్పాటుచేసిన బస శిబిరానికి సీఎం చేరుకున్నారు. దీంతో తొలిరోజు పల్నాడు జిల్లాలో మేమంతా సిద్ధం యాత్ర విజయవంతంగా ముగిసింది.

రూ.2 కోట్లు దాటిన స్వాధీన సొత్తు

గుంటూరు వెస్ట్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని తనిఖీ బృందాలు స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులు, మద్యం తదితర వాటి విలువ రూ.2,00,49,180కు చేరింది. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో రూ.2.54 లక్షలు, తెనాలి పరిధిలో రూ.3.34 లక్షలను సోమవారం తనిఖీ బృందాలు స్వాధీనం చేసుకున్నాయి.

‘వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం’

మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ



పార్టీలో చేరిన టీడీపీ శ్రేణులతో మోదుగుల, బాలాజీ, నాయకులు

మార్టూరు: రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఏకతాటిపై నడిచి పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ గెలుపే లక్ష్యంగా పని చేద్దామని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మార్టూరు విజయలక్ష్మి కల్యాణ మండపంలో నిర్వహించిన మండల పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్చూరు బరిలో నిజాయతీ పరుడు, సమర్థుడైన వ్యక్తి బాలాజీ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా బరిలో నిలవడం మంచి పరిణామమని, ఆయన నాయకత్వాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు బలపర్చాలన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అమలు పరిచిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని ప్రతి గడపకూ చేరాయన్నారు. ఈ పథకాలు తన ఓటమికి కారణమవుతాయని టీడీపీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు భయపడుతున్నారని మోదుగుల ఎద్దేవా చేశారు. అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ మాట్లాడుతూ తన కోసం, తన గెలుపు కోసం పనిచేస్తున్న కార్యకర్తలందరినీ గుండెల్లో పెట్టుకుంటానన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేసే ప్రతి ఒక్కరికీ ఎన్నికల అనంతరం తగు ప్రాధాన్యత, గుర్తింపు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథం బాబు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయడం తక్షణ కర్తవ్యమన్నారు. బాలాజీని గెలిపించి పర్చూరు నియోజకవర్గ చరిత్రను తిరగరాద్దామని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు మార్టూరుకు చెందిన కాపు నాయకులు ముప్పవరపు నారాయణ, రామిశెట్టి హనుమంతరావు, రాజుపాలెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మోదుగుల, బాలాజీ, రామనాథం బాబులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, చుండి లక్ష్మీనారాయణమ్మ, యద్దనపూడి, పర్చూరు ఎంపీపీలు భూక్యా శాంతిబాయి, పులగం రజనీ, మేకా ఆనందకుమారి, ప్రజా ప్రతినిధులు ప్రసంగించారు.

జన హృదయ నేత సీఎం వైఎస్ జగన్

- అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- కొణిదెనలో జోరుగా ఎన్నికల ప్రచారం



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో హనిమిరెడ్డి

బల్లికురవ: నవరత్నాల్లో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హమిమిరెడ్డి అన్నారు. సోమవారం బల్లికురవ మండలంలోని కొణిదెన గ్రామంలో బీసీ, ఎస్సీ కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఐదేళ్ల కాలంలో అందుతున్న సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి ఎలా సాధించారో అడిగి తెలుసుకున్నారు. ఓటర్లతో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు, లోకేష్ ప్రకటించే సూపర్ సిక్స్ పథకాలు నమ్మి మోసపోద్దన్నారు. 14 ఏళ్ల సీఎంగా పని చేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు పేరు చెబితే పేదలకు గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. ప్రజలకు అద్భుతమైన కొత్త మేనిఫెస్టో అందాలంటే జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు, తనకు ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు బటన్‌నొక్కి ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్, కొణిదెన సర్పంచ్ కె.లేపాక్షి విష్ణు, మాజీ ఎంపీటీసీ కుంచపు రాఘవరావు, పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అంజనీ ప్రసాదరెడ్డి, వల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు మంచ్యాల శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు టి.నరేష్, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, గుంజి ఆంజనేయులు, జంధ్రాజుపల్లి చిన గురవయ్య, బాలస్వామి, బండి హనుమంతరావు, దేవినేని కృష్ణబాబు, షేక్ జాన్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

‘వ్యాపారులకు అండగా నిలుస్తాం’

ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్



ప్రచారం నిర్వహిస్తున్న కరణం వెంకటేష్

చీరాల: వస్త్ర వ్యాపారానికి పేరు గాంచిన చీరాలలో వ్యాపారులందరికీ అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం చీరాల పట్టణంలోని ఎంజీసీ మార్కెట్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎంజీసీ మార్కెట్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. క్లాత్ మార్కెట్‌లోని ప్రతి వస్త్ర దుకాణాన్ని సందర్శించి వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల బ్రోచర్‌లను మాజీ ఎంపీ చిమటా సాంబుతో కలిసి ఓటర్లు, వ్యాపారులకు అందజేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వ్యాపారులు వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్ల నుంచి చీరాలలో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు వ్యాపారులకు తాము అన్ని విధాలుగా అండగా నిలిచామన్నారు.

వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేలా అండగా నిలిచామన్నారు. సంక్షేమం, అభివృద్ధి మళ్లీ కొనసాగాలంటే సీఎంగా జగనన్నను, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఎవరికీ భయపడొద్దని, మేం అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు మామిడాల రాములు, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, మల్లెల లలిత, ఆర్యవైశ్య ప్రముఖులు తిరువీధుల రవి, గుంటూరు మాధవరావు, శ్రీరామ్ వేణుగోపాల్, వి.రాము, కుమారస్వామి, బ్రహ్మానందం, శ్రీమన్నారాయణ, సుబ్బారావు, రాముడు, కె.సుబ్బారావు, చంద్రశేఖర్, లీలాధర్, చంద్ర, వివిధ విభాగాల నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక దంపతుల ఆత్మహత్య



మృతి చెందిన విష్ణుప్రసాద్, లక్ష్మి దంపతులు

బాపట్లటౌన్: అప్పుల బాధ తాళలేక దంపతులు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని అప్పికట్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అప్పికట్ల గ్రామానికి చెందిన పాయ్యా విష్ణుప్రసాద్ గత కొన్నేళ్లుగా అప్పికట్ల గ్రామంలోనే ఫెర్టిలైజర్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఎరువులు, పురుగు మందులు విక్రయించే క్రమంలో చేసిన అప్పులు తీరకపోవడం, వడ్డీలు పెరిగి తీర్చే పరిస్థితి లేకపోవడంతో సోమవారం అప్పికట్ల శివారులోని శివాలయం సమీపంలో అద్దెకు నివశించే గృహంలో విష్ణుప్రసాద్ (47), భార్య లక్ష్మి(41)లు ఇరువురు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతి చెందిన దంపతులకు ఒక కుమారుడు ఉన్నాడు. వ్యాపారి విష్ణుప్రసాద్ దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడకు చేరుకొని కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ మేరకు రూరల్ సీఐ శ్రీహరి కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు.

సాగర్ జలాలను సద్వినియోగం చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: నాగార్జునసాగర్ నుంచి విడుదలైన జలాలు నేడు బాపట్ల జిల్లాలోకి ప్రవేశించనున్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సాగర్ నుంచి నీరు విడుదలైన నేపథ్యంలో జల వనరులు, ప్రాజెక్టులు అనుబంధ శాఖల అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. తాగునీటి అవసరాల కొరకు మాత్రమే విడుదల చేసిన జలాలను వృథా చేయరాదని కలెక్టర్ సూచించారు. నాగార్జున సాగర్ కాల్వల కింద 125 చెరువులను నింపడానికి 800 క్యూసెక్కుల నీరు విడుదలైందన్నారు. నీటి చౌర్యం అరికట్టడానికి మండల స్థాయిలో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఆర్డీవోల నాయకత్వంలో 25 మండలాల టీమ్‌లు పని చేయాలని సూచించారు. ఉష్ణోగ్రత క్రమంగా పెరుగుతున్నందున వడగాల్పులకు ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, జల వనరుల శాఖ ఎస్ఈ అబుతాలిమ్, ఈఈ మల్లికార్జున రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, డీపీఓ రవికుమార్, ఆర్డీవోలు, ఇంజినీర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో అలసత్వం వద్దు

బాపట్ల: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఎన్నికలకు అవసరమైన సామగ్రి సేకరణ, కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు.

దేవాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం

- ఎంపీ నందిగం సురేష్, చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్
- వైఎస్సార్ సీపీలో 150 టీడీపీ కుటుంబాలు చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులతో ఎంపీ సురేష్, వెంకటేష్

చీరాల టౌన్: రాష్ట్రంలో 2019 ఫలితాల మాదిరిగానే 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జన సునామికి ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు గల్లంతవుతాయని బాపట్ల ఎంపీ అభ్యర్థి, ఎంపీ నందిగం సురేష్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయితీలో టీడీపీని వీడిన 150 కుటుంబాలు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో ఎంపీ నందిగం సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. దేవాంగ ముఖ్య నాయకులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించగా వెంకటేష్, నందిగం సురేష్‌లు పాల్గొని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా దేవాంగులను టీడీపీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని, దేవాంగుల సంక్షేమానికి చేయూతనివ్వకుండా చంద్రబాబు మోసం చేశారన్నారు. 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగనన్న దేవాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా దేవాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటుగా రాజకీయంగా దేవాంగులకు అన్ని విభాగాల్లో సముచిత స్థానం కల్పించారన్నారు.